# Penumalli Madhu

EX. MEMBER OF PARLIAMENT
(RAJYA SABHA)

**Office:** CPI(M) State Committee Office,
H.No: 27-30-03, Aakulavari Street,
Governorepet, Vijayawada - 520002.
Phone: (O) 0866 - 2577202, Fax 2577203


**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**విజయవాడ,**
**తేది : 06 డిశంబరు, 2022.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : రేషన్ డీలర్ల ఉపాధి భద్రతపై ఆందోళన – రక్షణ కల్పించాలని కోరుతూ...**

**ఆర్యా!**

రేషన్ డీలర్ అథెంటికేషన్‌తో డోర్ డెలివరీ చేసే విధానం కావాలని వారు కోరుతున్నారు. ఇది వారి ఉపాధి రక్షణకు తోడ్పడుతుంది. ఇప్పటికే పంచదార, మంచినూనె వగైరా నిత్యావసర సరుకుల సరఫరా ఆపేశారు. కేవలం బియ్యం వరకే పంపిణీ జరుగుతోంది. డీలర్ల మార్జిన్ బాగా తగ్గిపోయింది. మధ్యాహ్న భోజనం తాలూకు సరఫరా చేసిన బియ్యం బిల్లులు బకాయిలు ఏళ్ళ తరబడి చెల్లించలేదు. నాన్ పిడిఎస్ సరుకులు అమ్ముకునే విధానం ఇంటింటికీ సరఫరా విధానం వల్ల ఆగిపోయింది. ఖాళీ గోనె సంచులు కూడా లాగేసుకొన్నారు. వీటన్నింటి వల్ల వేలాది మంది డీలర్ల ఉపాధి ప్రమాదంలో బడింది. కనుక వారి జీవనోపాధికి ప్రత్యామ్నాయం చూపాలి. సంక్షేమ విధానాలు వీరికి కూడా వర్తింపజేయాలని కోరుతున్నాను.

ప్రజాపంపిణీ వ్యవస్థ రక్షణతోపాటు వారి జీవనోపాధి కూడా ముఖ్యమని భావించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వెంటనే డీలర్లతో తమరు చర్చించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(ఎం) మాజీ పార్లమెంటు సభ్యులు